సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 11 । ఆగస్టు । 2023



చేబ్రోలు కాలనీ పరిశీలన

ఉంగుటూరు: చేబ్రోలు కాలనీని ఈ నెలలో సీఎం వర్చువల్ విధానంలో ప్రారంభించను న్నారు. గురువారం కాలనీని ఎమ్మెల్యే వాసు బాబు అధికారులు పరిశీలించారు.



కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

పెదపాడు : పెదపాడు మండలం వీరమ్మకుం ట గ్రామానికి 10 టన్నుల కోళ్ల వ్యర్థాలు తర లిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

పంచామృతాలతో పూజలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ పంచాయతన క్షేత్రంలో గురువారం విఘ్నేశ్వర పూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల విరాట్‌కు పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో విశే షంగా అభిషేకాలు నిర్వ హించారు.



న్యూస్‌రీల్

పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్తగా గుడాల గోపి



గుడాల గోపి

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా గుడాల హరిగోపాల రావు (గోపి)ను నియ మించారు. గురువారం పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియ మించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడిం చింది. భీమవరం నియోజకవర్గంలోని వీరవా సరం గ్రామానికి చెందిన గోపి నవదుర్గా మెరైన్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్, గుడాల ఎక్స్‌పోర్ట్ వ్యాపారం చేస్తున్నారు. ఆయనకు భార్య మం గతాయారు, కుమారుడు సాయిబాలాజీ, కుమార్తె కోమలి శ్రీ విజయదుర్గ ఉన్నారు. ఆయన బీఏ పూర్తిచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనను నియోజకవర్గ ఇన్‌చా ర్జ్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గం లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేలా పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.

29 నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు



ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెం కన్న ఆలయంలో ఈ నెల 29 నుంచి స్వామి వారి దివ్య పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వేండ్ర త్రినా థరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలను వచ్చే నెల 1 వరకు అత్యంత వైభవంగా జరుపుతామన్నారు. ఏడాది పొడ వునా ఆలయంలో తెలిసీ, తెలియక జరిగిన తప్పుల ప్రాయశ్చిత్తం నిమిత్తం నాలుగు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలు జరపడం ఇక్కడ సంప్రదాయంగా వస్తుందన్నారు. అం దులో భాగంగా ఆలయ అర్చకులు 29న అం కురార్పణతో ఈ ఉత్సవాలకు శ్రీకారం చుడ తారని తెలిపారు. 30న పవిత్రాధివాసం, 31న పవిత్రావరోహణ, ఉత్సవాల్లో ఆఖరి రోజైన వచ్చేనెల 1న ఆలయ యాగశాలలో మహా పూర్ణాహుతి వేడుకలు కన్నులపండువగా జరు గుతాయన్నారు. ఈ ఉత్సవాలు జరిగే నాలుగు రోజుల పాటు ఆలయంలో స్వామివారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్టు ఈఓ తెలిపారు.

నేడు వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

తణుకు: జిల్లాలోని వ్యాయామ విద్య ఉపాధ్యా యుల కార్యవర్గ సమావేశం శుక్రవారం పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూలు ఆవరణలో ఏర్పాటు చేసినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్ర టరీ బి.జాన్సన్ తెలిపారు. ఉదయం 9 గంట లకు కార్యవర్గ సమావేశం అనంతరం మధ్యాహ్నం 1 గంటకు జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. ఈ ఏడాదిలో జరగబోయే స్కూల్ గేమ్స్ క్రీడా జట్ల ఎంపిక తేదీలు, వేదికలు ఖరారు చేయడంతోపాటు.. ఆడదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు సంబం ధించి మండల, నియోజకవర్గ స్థాయిలో కమి టీలను ఏర్పాటు చేస్తామన్నారు.

సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలి

సాక్షి, భీమవరం: విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ ఆర్‌వీ రమణ అన్నారు. భీమవరం లూథరన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈనాటి బాలలే రేపటి శాస్త్రవేత్తలుగా మారాలంటే విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంచాల న్నారు. వారిని ఉత్తేజపరిచేవిధంగా విద్యాబోధన సాగాలన్నారు. డీవైఈఓ డి.శ్రీరామ్, వి.ఎం శ్యామ్ ప్రసాద్, డీఐ శ్రీనివాసరావు, మురళీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో గుంటూరులో ఐలు మహాసభలు

ఏలూరు (టూటౌన్): ఈ నెల 12, 13 తేదీల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) 12వ రాష్ట్ర మహాసభలు గుంటూరులో నిర్వహి స్తున్నట్లు ఐలు ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఓరు గంటి శైలజ తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ఐలు 12వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా శైలజ మాట్లాడుతూ గుంటూరు రిం గ్ రోడ్డులోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయ న్నారు. ఈ సభలో ముఖ్య అతిథిగా మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ హాజరవుతున్నారన్నారు. రెండో రోజున ప్రముఖ జర్నలిస్టు తీస్తా సెతల్వాద్ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోర్టులకు చెందిన 500 మంది న్యాయవాదులు ప్రతినిధులుగా హాజరవు తున్నట్లు తెలిపారు.

పేదింటి పెళ్లికి సాయం

- వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా ఆర్థికసాయం
- జిల్లాలో ఇంతవరకూ 3 విడతల కళ్యాణమస్తు పంపిణీ
- కల్యాణమస్తులో 1476 జంటలకు రూ.10.07 కోట్లు అందజేత
- 129 కులాంతర వివాహాలకు రూ.1.20 కోట్ల ఖర్చు



భీమవరం కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు ఆర్థిక సాయం చెక్కును అందిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): పేదింటి పెళ్లికి ప్రభుత్వం సాయం అందిస్తుంది. ఆర్థికంగా ఆసరాగా నిలుస్తుం ది. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల, భవన నిర్మాణ కార్మికుల పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించి భరోసా ఇస్తున్నారు. ఆడపిల్ల పెళ్లంటే పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆందోళన చెందే రోజులు పోయాయి. వారికి భారం తగ్గిం చాలని ప్రభుత్వం నుంచి ఆయా వర్గాలకు రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు సాయం చేస్తున్నారు. ఇంతవరకూ మూడు విడతలుగా కల్యా ణమస్తు, షాదీ తోఫా అమలు చేశారు.

లబ్ధిదారుల హర్షం

ఇంటి పెద్ద కొడుకుగా జగన్‌మోహన్‌రెడ్డి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించడం గొప్ప విష యమని నూతన వధువులు అంటున్నారు. పేద తల్లి తండ్రులకు ఇంతకన్న పెద్ద సాయం మరొక్కటి ఉం డదని ప్రశంసిస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాల నలో పేద తల్లిదండ్రులకు అప్పుల బాధ తప్పిందని ప్రశంసిస్తున్నారు.

మూడు విడతలుగా రూ.10.07 కోట్ల పంపిణీ

జిల్లాలో మూడు విడతల్లో కల్యాణమస్తు, షాదీతోఫా పథకంలో 1476 జంటలకు రూ 10.07 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. 365 ఎస్సీ జంటలకు రూ.3.65 కోట్లు, 7 ఎస్టీ జంటలకు రూ.7 లక్షలు, 913 బీసీ జంటలకు 4.56 కోట్లు, దివ్యాంగులు 22 జంటలకు రూ.33 లక్షలు, కులాంతర వివాహం చేసుకున్న 77 బీసీ జంటలకు రూ.57.75 లక్షలు, కులాంతర వివాహం చేసుకున్న 50 ఎస్సీ జంటలకు రూ.60 లక్షలు, కులాంతర వివాహం చేసుకున్న 2 ఎస్టీ జంటలకు రూ 2.40 లక్షలు, భవన నిర్మాణ కార్మికుల ఇంట్లో వివాహాలకు రూ 9.60 లక్షల చొప్పున అందించారు. షాదీ తోఫా ద్వారా జిల్లాలో మూడు విడతల్లో 16 మంది జంటలకు రూ.16 లక్షలు ఇచ్చారు.

వర్గాల వారీగా లబ్ధి

- ఎస్టీ, ఎస్సీలకు రూ.లక్ష
- ఎస్సీలు కులాంతర వివాహం చేసుకుంటే రూ 1.20 లక్షలు
- ఎస్టీలు కులంతర వివాహం చేసుకుంటే రూ 1.20 లక్షలు
- బీసీలకు రూ.50 వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.75 వేలు
- మైనార్టీలకు రూ.లక్ష
- దివ్యాంగులకు రూ. 1.50 లక్షలు
- ఓసీలోని భవన నిర్మాణ కార్మికుల పిల్లల వివాహానికి రూ.40 వేలు

రూ. లక్ష సాయం చేశారు



నాకు జనవరిలో పెళ్లయ్యింది. కళ్యాణమస్తుకు దరఖాస్తు చేసు కున్నాను. ప్రభుత్వం కల్యాణ మస్తులో రూ.లక్ష ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషంగా ఉంది.

– ఎస్.భూమిక, పాలకొల్లు

రూ. 1.50 లక్షల సాయం



నాకు పెళ్లి కానుక ద్వారా రూ.1.50 లక్షలు ఆర్థికసాయం అందింది. చాలా సంతోషంగా ఉంది. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడ పిల్లలకు, దివ్యాంగుల పెళ్లిళ్లకు సీఎం జగన్ సార్ ఇస్తున్న పెళ్లికానుక భరోసాగా నిలుస్తుంది.

– ఐ.తులసి, మార్టేరు

ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి మూడు నెలలకు ఈ పథకం ద్వారా లబ్ధి అందిస్తున్నాం. ఈ పథకానికి దరకాస్తు చేసుకోవడానికి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌ను సంప్రదించి పెళ్లికి సంబంధించి పత్రాలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలి. పెళ్లయిన తర్వాత వేగంగా రిజి స్ట్రేషన్ చేసుకుని ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి.

– పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్

డబ్బు కోసమే బాబును సమర్థిస్తున్న పవన్

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



పుల్లాయగూడెంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: ప్రస్తుత జగన్, గత చంద్రబాబు పాలనను కనీసం బేరీజు వేసుకో కుండా ఏకపక్షంగా చంద్రబాబును పవన్ కళ్యాణ్ సమర్థిస్తున్నాడని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దుయ్యబట్టారు. గురు వారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం పుల్లా యగూడెంలో మీడియాతో మాట్లాడారు. పవన్ కేవలం డబ్బు కోసం మాత్రమే చంద్రబాబును సమర్థిస్తున్నాడని విమర్శించారు. అసలు రాజకీయ పార్టీ ఎందుకు పెట్టావని నిలదీశారు. షామియానా టెంట్‌హౌస్ మాదిరిగా పార్టీని తయారు చేశావన్నారు. చంద్రబాబు మార్కు ఉన్న ఏ ఒక్క పథకమైన ఉంటే చెప్పాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా పవన్ తెలివి తెచ్చుకోకుం టే దేవుడు కూడా ఏం చేయలేడన్నారు.

ప్రపంచ కుబేరుడిగా మారాలనే..

ప్రపంచంలోనే అత్యంత కుబేరుడిగా మారాలనే చంద్రబాబు అమరావతికి తెర లేపారని కొట్టు సత్యనారాయణ విమర్శించారు. చంద్రబాబు తన పాలనలో లక్షల కోట్లు దోచేశాడని.. ఆ సొమ్ముతో భూములు కొనుగోలు చేశాడని ఆరో పించారు. అమరావతి ప్రాంతంలో రూ.2 లక్షల కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు వేసి తన భూములకు మంచి ధర వస్తే ఆ ధనంతో ప్రపంచ కుబేరు డిగా మారాలనే ఆలోచనలో భాగమే అమ రావతి అని పేర్కొన్నారు.

సాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



శేషమ్మ చెరువులో చెత్త తొలగింపునకు ఆదేశాలు జారీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: నియోజకవర్గంలో సాగు నీటి ఎద్దడి రాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖాధికారులకు మాజీ మంత్రి, వైఎస్సా ర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనా థరాజు ఆదేశించారు. గురువారం ఆచంట మం డలం శేషమ్మ చెరువు, పెనుగొండ మండలం కొఠా లపర్రు, సోమరాజు చెరువు, మునమర్రు, వడలి, వెంకట్రామపురంలో వరి చేలను, రామన్నపాలెం కాలువను పరిశీలించారు. 10 రోజులుగా నీటి ఎద్ద డితో రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల్లో కొబ్బరి ఆకులు, అరటి చెట్లు వేయడం వల్లే నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్ప డుతుందని తెలిపారు. దీనికి తోడు గత సీజన్‌లో సీలేరు నీరు కాలువల్లోకి రావడంతో కర్ర నాచు పెరిగి నీటి ప్రవాహానికి అడ్డు తగుతుందన్నారు. కర్రనాచు తొలగించడానికి, కాలువల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాలు సత్వరం తొలగించాలన్నారు. రైతులు సైతం అధికారులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. శివారు ప్రాంతాలకు సైతం నీరు అందించేలా అధికారులు ఎప్పటికపుడు పర్య వేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, శేషమ్మ చెరువు, రామన్నపా లెం, దేవ సర్పంచ్‌లు జక్కంశెట్టి శ్రీరాములు, యర్రంశెట్టి బుజ్జి, నల్లూరి సత్యనారాయణలు, విత్తనాభివృద్ధి కార్పొరేషన్ డైరక్టరు పోతుమూడి రామచంద్రరావు, సచివాలయ మండల కన్వీనరు సాకా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులంటే అపార గౌరవం

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



ఉపముఖ్యమంత్రి కొట్టును సత్కరిస్తున్న బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

తాడేపల్లిగూడెం అర్బన్: బ్రాహ్మణత్వం గొప్పదని, బ్రాహ్మణులంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అపార మైన గౌరవం ఉందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సనాతన హిందూ ధర్మాన్ని కాపాడేందుకు దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మ ప్రచార పరిషత్‌ను ఏర్పాటు చేశామని మంత్రి కొట్టు వెల్లడించారు. అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం, అర్చక సమాఖ్య ప్రతినిధులు మంత్రి కొట్టును కలిసి ఘనంగా గురువారం సత్కరించారు. భీమవరం గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో సంభవిం చిన దుర్ఘటనకు ప్రభుత్వం స్పందించిన తీరుపట్ల బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కొట్టు తక్షణం స్పందించి భీమ వరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసుతో చర్చించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడం ప్రశంసనీ యమన్నారు. కొట్టు మాట్లాడుతూ.. సోమేశ్వ రస్వామి దర్శనార్థం వచ్చిన ఒక అర్చకుడిపై దేవ స్థానం చైర్మన్ భర్త దురుసుగా ప్రవర్తించడం దురదృ ష్టకరమన్నారు. ఈ సంఘటన తన దృష్టికి రాగానే తక్షణ చర్యలు చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం బ్రాహ్మణులకు, అర్చకులకు ప్రత్యేక స్థానం కల్పిం చిందన్నారు. ప్రభుత్వం, దేవదాయ శాఖ ధర్మ ప్రచార పరిషత్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవల అన్నవరం శ్రీరమా సత్యనారాయణస్వామి దేవ స్థానం వద్ద కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ఈనెల 16న శ్రీకాళహస్తిలో నిర్వహించడంతోపాటు రాష్ట్రంలోని అన్ని దేవాయలాల్లో ప్రతీ ఆలయ పరి ధిలో నెలరోజులపాటు ఏడాది పొడవునా ధర్మప్ర చారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్ర మలో అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య ఉపాధ్య క్షుడు ద్రోణంరాజు రవికుమార్, సత్యవాడ దుర్గాప్ర సాద్, ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సభ్యులు జి.కామేశ్వరశర్మ, కృష్ణాజిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రయాగకృష్ణ, సూరంపూడి కామేష్, వెల వలపల్లి జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడు సర్పంచ్ పదవులకు 8 నామినేషన్లు

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో నిర్వహిస్తున్న పంచాయతీ ఎన్నికల్లో 3 సర్పంచ్ పదవులు, 28 వార్డు మెంబర్ల పదవులకు నామినేషన్ల చివరి రోజు వివరాలను జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. జిల్లాలో ఇరగవరం మండలం కావలిపురం, పాలకొల్లు మండలం అగర్తిపాలెం, యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామ పంచాయతీల సర్పం చ్ పదవులకు 8 నామినేషన్లు వేశారన్నారు. వార్డు మెంబర్ల పదవి కోసం 76 నామినేషన్లు వేయగా, 9 వార్డు పదవులకు మాత్రం సింగిల్ నామినేషన్లు వేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

21 వరకు ఓటర్ల జాబితా సవరణ

కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): రాజకీయ పార్టీల ప్రతిని ధులు అపోహలకు తావులేని విధంగా సమాచారం, అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పి. ప్రశాంతి కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రశాంతి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ఈనెల 21 వరకు జరుగుతుందన్నారు. 22 నుంచి రేషనలైజేషనల్ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలి పారు. జాబితాలను పరిశీలించి ఏమైనా అభ్యంత రాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సంద ర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ బీఎల్‌ఓలు వారి పరిధిలో కేటాయించిన ఓటర్లను మాత్రమే విచారిస్తున్నారని వారి పరిధిలో ఇంకా ఇళ్లు ఉన్నా పరిశీలించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసు కువచ్చారు. వలస పోయిన, చనిపోయిన ఓటర్లకు సంబంధించి జాబితాలో పేర్లను తొలగించేందుకు సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. కలెక్టర్ స్పం దిస్తూ బీఎల్‌ఓ పరిధిలో ఓటర్ల జాబితాలో లేకున్నా ఇల్లు ఉంటే ప్రత్యేక విషయంగా పరిగణించి జాబితా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుం దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం

- విద్యార్థుల్లో మేధను వెలికితీస్తున్న ఇన్‌స్పైర్ మనక్
- నూతన ప్రాజెక్టుల రూపకల్పనకు మార్గదర్శనం
- జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టుకు రూ.10 వేలు



సైన్స్ ఫెయిర్‌లో ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న విద్యార్థులు (ఫైల్)

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): విద్యార్థుల్లో దాగున్న ప్రతి భను వెలికితీసి.. వారిని భావి భారత శాస్త్రవేత్తలు, మేధావులుగా ఇప్పటి నుంచే తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల పథకాన్ని అమలు చేస్తోంది.మన చుట్టూ ఎందరో బాల మేధా వులు ఉంటారు. తాము చూసిన అంశానికి నూతనత్వం జోడిస్తే అది మరింత మెరుగైన అంశం గా రూపొందించవచ్చనే ఆలోచన వారి మస్తిష్కంలో ఉంటుంది. చిన్నపిల్లలు కావడంతో వారి మాటలను పట్టించుకునే వారు కనిపించరు. అలాంటి వారిని ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ 2009- 10 నుంచి ఇన్‌స్పైర్ మన క్‌కు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

లక్ష ప్రతిపాదనల వరకూ పరిశీలన

విద్యార్థుల ఆలోచనలకు మరింత పదును పెట్టి వారికి సరైన మార్గదర్శనం చేసేందుకు సైన్స్ ఉపా ధ్యాయులు కృషి చేయాలి. ఈ మేరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ కేంద్రంగా పని చేస్తున్న నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంస్థ పాఠశాల విద్యార్థుల మానసిక వికాసానికి సంబంధించిన పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్ర మంలో భాగంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల్లో ఈ కార్యక్రమాలపై అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టింది. ఆయా పాఠశాలల్లో అంతర్గత పోటీలు నిర్వహించి విద్యార్థుల మస్తిష్కంలో పుట్టిన ఆలోచన లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తారు. వీటిలోంచి అత్యుత్తమమైన ప్రతిపాదనలను ఎంపిక చేసి వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇన్‌స్పైర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. దేశ వ్యాప్తంగా ఆయా పాఠశాలల నుంచి వచ్చిన ప్రతిపాదనలను బేరీజు వేసి వాటిలోంచి లక్ష ప్రతిపాదనల వరకూ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ పరిశీలించి ఎంపిక చేస్తుంది.

జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులకు రూ.10 వేలు

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఎంపిక చేసిన ప్రతి ప్రాజెక్టును జిల్లాల వారీగా విడదీసి ఆ ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థి ఖాతాలో రూ.10 వేలు జమ చేస్తారు. విద్యార్థి ఖాతాలో జమైన నగదుతో ప్రాజెక్టును భౌతికంగా అభివృద్ధి చేసి వాటిని జిల్లా స్థాయిలో నిర్వహించే సైన్స్ ప్రదర్శనలో ఉంచుతారు. ఈ ప్రద ర్శనలో అత్యుత్తమంగా నిలిచిన ప్రాజెక్టును రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టు లుగా ఎంపికైన వాటిని జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల నమూనాలను మరింత మెరుగుపరుచుకోవడానికి శాస్త్ర, సాంకేతిక మండలి ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థికి మరో రూ. 25 వేలు మంజూరు చేస్తుంది.

ఉమ్మడి జిల్లా నామినేషన్లు, అవార్డులు

సంవత్సరం	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22
నామినేషన్లు	3200	5010	2470	3250	1853	1720
జిల్లా స్థాయి అవార్డులు	320	499	246	321	180	172
జాతీయస్థాయి అవార్డులు	32	50	25	31	18	16
అంతర్జాతీయ అవార్డులు	03	05	03	02	02	--
రాష్ట్రపతి భవన్‌లో అత్యున్నత పురస్కారం	01	01	01	--	--	--

అంశాలు ఇవే

విద్యార్థులు తాము ఏ అంశాలపై ప్రాజెక్టులను రూపొందించాలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సూచించింది. సమాజానికి ఉపయోగపడే శాస్త్రీయ ఆలోచనలు, ఆవిష్కరణ అంశాలను ఎం పిక చేసుకోవాలి. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇం డియా, స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా, క్లీన్ ఇండియా, సమాజాభివృద్ధి అంశాలపైనే ప్రాజె క్టులు రూపొందించాల్సి ఉంటుంది. ఇది కేవలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కాక ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ వర్తిస్తుంది. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 10 నుంచి 15 ఏళ్ళ వయసు లోపు విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక అంశాల్లో ఉండే ప్రతిభకు పదును పెట్టేందుకు ఇన్‌స్పైర్ మనక్ చక్కని వేదిక. ఈ మేరకు జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయిలో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నారు.

బాల శాస్త్రవేత్తలకు గొప్ప అవకాశం



శాస్త్రవేత్తలుగా ఎదగాలనుకునే బాలలకు ఇది గొప్ప అవ కాశం. వారిలో ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి, తమలోని సృజనాత్మక శక్తికి పదును పెట్టడానికి ప్రభుత్వం నుంచి సహకారం ఈ అవార్డుల ద్వారా సహకారం లభిస్తుంది. సమాజంలో ఉన్న సమస్యలపై అవగాహన కలిగితే వాటిపై మనసులో కలిగే స్పందన ఆధారంగా ఉత్తమ ప్రాజెక్టుల రూపకల్పన సాధ్యమవుతుంది.

– సీహెచ్‌ఆర్‌ఎం చౌదరి, జిల్లా సైన్స్ అధికారి

ప్రతి పాఠశాల నుంచి దరఖాస్తులు ఉండాలి



జిల్లాలో ప్రతి పాఠశాల నుంచి ఇన్‌స్పైర్ మనక్ అవార్డు లకు దరఖాస్తులు తప్పనిసరిగా ఉండాలి. ఉన్నత పాఠశా లల నుంచి కనీసం 5 ప్రాజెక్టులు, ప్రాథమికోన్నత పాఠ శాల నుంచి కనీసం 3 ప్రాజెక్టులు పోటీలకు పంపేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఏడాది కూడా జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా సైన్స్ ఉపాధ్యాయులు వారికి మార్గనిర్దేశనం చేయాలి.

– పీ.శ్యామ్ సుందర్, ఏలూరు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి

క్లుప్తంగా

దొంగ నోట్ల ఘటనలో ఇద్దరి అరెస్టు

జంగారెడ్డిగూడెం: దొంగనోట్లు చలామణి చేసి కారులో పరారవుతున్న ఇద్దరు వ్యక్తులను గురువారం రాత్రి పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాలతో ఎస్సై ఎం.సాగర్‌బాబు, ఎస్‌బీ హెచ్‌సీ రాజు, సిబ్బంది గురువారం రాత్రి స్థానిక శ్రీనివాసపురం జంక్షన్ వద్ద నిఘా వహించారు. ఆ సమయంలో ఇద్దరు యువకులు కారులో వెళుతుండటాన్ని గమనించి వారిని వెంబడించి పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.50 లక్షల అసలు నగదు, కారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తమ వద్ద ఉన్న దొంగనోట్లను అప్పటికే చలామణి చేశారని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

స్వర్ణాంధ్రలో 'బెదురులంక' చిత్ర యూనిట్ సందడి



విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న హీరో కార్తికేయ, హీరోయిన్ నేహాశెట్టి

నరసాపురం రూరల్: బెదురులంక–2012 చిత్రం హీరో, హీరోయిన్లు కార్తికేయ, నేహాశెట్టి గురువారం నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో సందడి చేశారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాను అందరూ ఆదరించాలన్నారు. హీరోయిన్ నేహాశెట్టి మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ అలరిస్తుందని చెప్పారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా అందరినీ కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆర్‌కే మీడియా ప్రమోషన్ టీం మాట్లాడుతూ బెదురులంక అనే ఊరిలో 2012 యుగాంతం వస్తుందన్న పుకార్లు ఎలాంటి పరిణామాలు తీసుకొచ్చాయనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కిందన్నారు. హీరో, హీరోయిన్లు విద్యార్థులతో ఫొటోలు, సెల్ఫీలు దిగి సందడి చేశారు. కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, స్వర్ణాంధ్ర కళాశాల డైరెక్టర్ అద్దాల శ్రీహరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడేలా..

- నేడు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడత నిధులు విడుదల
- అమలాపురంలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్



డ్వాక్రా సమావేశంలో సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళలు (ఫైల్)

ఏలూరు (టూటౌన్): మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడేలా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఈ పథకంలో మూడు విడతలుగా నగదు అందజేసిన ప్రభుత్వం తాజాగా శుక్రవారం కోనసీమ జిల్లా అమలాపురంలో నాలుగో విడత వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నిధులు అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. వాస్తవానికి గత నెల 26న ఈ పథకాన్ని అమలాపురంలో ప్రారంభించాల్సి ఉండగా, వర్షాల కారణంగా ఆరోజు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడత కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ నెల 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన స్వహస్తాలతో ప్రారంభించనున్నారు.

రెండు జిల్లాల్లో రూ.114.75 కోట్ల లబ్ధి

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడతలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో మొత్తం 76,819 స్వయం సహాయక సంఘాలకు చెందిన 8,38,596 మందికి రూ.114.75 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. ఏలూరు జిల్లా పరిధిలోని 42,404 గ్రూపులకు చెందిన 4,67,406 మందికి రూ.61.74 కోట్ల వరకు ప్రయోజనం చేకూరనుంది. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని 34,415 గ్రూపులకు చెందిన 3,71,190 మందికి రూ.53.01 కోట్లు లబ్ధి కలుగనుంది.

అర్హులందరికీ వర్తింపు



అర్హత ఉన్న ప్రతి మహిళకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని వర్తింపచేస్తున్నాం. నాలుగో విడత సున్నా వడ్డీ సొమ్మును శుక్రవారం సీఎం వైఎస్ జగన్ విడుదల చేయనున్నారు. ఏలూరు జిల్లాలో 37,658 గ్రూపులకు చెందిన 4,21,572 మందికి రూ.53.79 కోట్ల మేరకు సున్నా వడ్డీ రాయితీ లభించనుంది.

– ఆర్.విజయరాజు, డీఆర్‌డీఏ పీడీ, ఏలూరు జిల్లా

రుణాలు సక్రమంగా చెల్లిస్తే లబ్ధి



తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించిన వారికి వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా లబ్ధి వర్తించేలా చర్యలు తీసుకున్నాం. పశ్చిమగోదావరి జిల్లాలో 28,874 గ్రూపులకు చెందిన 3,12,705 మందికి మొత్తం రూ.42.86 కోట్లు ప్రయోజనం చేకూరనుంది.

– ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఆర్‌డీఏ పీడీ, పశ్చిమగోదావరి జిల్లా

అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.సుధీర్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కామవరపుకోట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పాగదాల నాగమణి వెంట్రుకల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ 19న మధ్యాహ్నం మండలంలోని గొల్లగూడెంలో ఆమె వెంట్రుకల వ్యాపారం చేస్తోంది. ఆ సమయంలో అక్కడికొచ్చిన కామవరపుకోటకు చెందిన వజ్రగిరి తిరుపతయ్య, వజ్రగిరి రాంబాబు పాతకక్షల నేపథ్యంలో నాగమణిని వెనుక నుంచి పట్టుకుని, అసభ్యకరంగా ప్రవర్తించారు. కేకలు విని ఆమె భర్త అక్కడికి రావడంతో తిరుపతయ్య, రాంబాబు వెంటనే ఆమెను పక్కకు పడవేసి అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై పెద్దల వద్ద పంచాయితీ పెట్టినా న్యాయం జరగలేదు. దీంతో బాధితురాలు గురువారం ద్వారకాతిరుమల పోలీసులను న్యాయం చేయాలంటూ ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గురువారం చెప్పారు.

పౌల్ట్రీ మందుల నిల్వలపై తనిఖీలు

- తణుకులో డ్రగ్, విజిలెన్స్ అధికారుల దాడులు
- అనుమతులు లేకుండా గోదాముల్లో భారీగా నిల్వలు
- హోల్‌సేల్ లైసెన్స్‌తో రిటైల్‌గా విక్రయాలు



తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలో గోదాముల్లో అనుమతులు లేకుండా మందుల నిల్వలు



శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్‌లో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్, డ్రగ్ అధికారులు

తణుకు: నిబంధనలకు విరుద్ధంగా పౌల్ట్రీ మందులు విక్రయిస్తున్నారనే సమాచారంతో తణుకులోని పౌల్ట్రీ మందుల నిల్వల గోదాములపై ఔషధ నియంత్రణ శాఖ, విజిలెన్స్ అధికారులు గురువారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్ సంస్థపై చేసిన దాడుల్లో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున పౌల్ట్రీ మందులు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్, జాహ్నవి మార్కెటింగ్ అసోసియేట్స్‌తోపాటు వీటికి అనుసంధానంగా ఉన్న ఐదు గోదాములపై ఈ దాడులు చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మూడు గోదాములతోపాటు శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్ వద్ద మరో రెండు గోదాములను అధికారులు తనిఖీలు చేశారు. వీటిలో ఒక గోదాముకు మాత్రమే అనుమతులు ఉన్నట్లు తేల్చారు. అంతేకాక హోల్‌సేల్ లైసెన్సు తీసుకుని రిటైలర్లకు విక్రయించాల్సిన మందులను నేరుగా రైతులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. తణుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పి.మల్లికార్జునరావు, విజిలెన్స్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి.జీవని మాట్లాడుతూ అనుమతులు లేకుండా గోదాములు నిర్వహిస్తుండటమే కాక వాటిల్లో మందుల నిల్వకు అనుమతులు లేవని తనిఖీల్లో గుర్తించామని చెప్పారు. తనిఖీలపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. మందుల విక్రయంపై శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్ సంస్థపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పౌల్ట్రీ ముసుగులో ఆక్వాకు విక్రయాలు?

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో ఇటీవల ఆక్వా సాగు విస్తరించింది. తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా చేపలు, రొయ్యల సాగులో నిషేధిత యాంటీబయోటిక్స్ మందులను వినియోగిస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే పౌల్ట్రీ మందులను పెద్ద ఎత్తున ఆక్వాకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 2 లక్షల ఎకరాల్లో విస్తరించిన ఆక్వా సాగుకు పౌల్ట్రీ మందులు విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. తణుకు పట్టణంలోని వ్యాపారులు పెద్ద మొత్తంలో పౌల్ట్రీ మందులను ఆక్వాకు తరలిస్తూ ఏటా రూ.వందల కోట్లు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఒక సంస్థ ద్వారా లైసెన్సులు లేని వ్యాపారులకు మందులు సరఫరా చేస్తున్న వ్యవహారం వెలుగుచూడటం గమనార్హం.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత

ఏలూరు (టూటౌన్): అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ఆయా శాఖల ఉన్నతాధికారులు పనిచేయాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత కోరారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల్లో భాగంగా సంక్షేమ పథకాలకు సంబంధించి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ అవుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ పథకాల ప్రగతిని, ఈకేవైసీ స్టాటస్‌ను సమీక్షించారు. ఆయా మండల, మున్సిపల్ స్థాయిల్లో లబ్ధిదారులకు సంబంధించి ఈకేవైసీ చేయడంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సత్వరం పరిష్కరించే దిశగా వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ వి.జయప్రకాష్, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, జిల్లా బీసీ సంక్షేమాధికారి ఆర్‌వీ నాగరాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్.కుముదిని సింగ్, క్రిస్టియన్, మైనార్టీ సంక్షేమ శాఖ ఈడీ ఎస్.కృపావరం పాల్గొన్నారు.

'వాహనమిత్ర'పై 22 వరకు అభ్యంతరాల స్వీకరణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వైఎస్సార్ వాహన మిత్ర పథకంలో 2023–2024 ఆర్థిక సంవత్సరానికి గాను సంబంధించిన అభ్యంతరాలను ఈ నెల 22వ తేదీ వరకు స్వీకరిస్తామని ఏలూరు ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంతకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఆటో, టాక్సీ, మాక్సీ, క్యాబ్ ఉన్న డ్రైవర్లకు వారి వాహనాల బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రిపేర్లు ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద రూ.10వేలు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ పథకంలో అందిన దరఖాస్తులను ఆరు విడతలుగా పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 31న అర్హుల బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేస్తారని ఆమె తెలిపారు.

బాలుడి అదృశ్యంపై కేసు నమోదు



బాలుడు పోకల వెంకట కల్యాణ్

పెంటపాడు: మీనవిల్లూరు గ్రామానికి చెందిన ఓ బాలుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ పాండురంగారావు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో బుధవారం ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటున్న ఆరేళ్ల వయస్సున్న తన కుమారుడు పోకల వెంకట కల్యాణ్ తొమ్మిది గంటల తరువాత కనిపించ లేదని తల్లి శిరీష పోలీసులకు ఫిర్యాదు చేసింది. బుధవారం నుంచి బాలుడి కోసం గాలించినా ఆచూకీ తెలియలేదని, దీంతో గురువారం ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గడపగడపకు సంక్షేమం



తాడేపల్లిగూడెం రూరల్ : వెంకట్రావుపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడి మృతి



యాక్సిడెంటు జరిగిన ప్రదేశంలో పడివున్న లెనిన్ చౌదరి మృతదేహం

ఉంగుటూరు: నాచుగుంట వద్ద హైవేపై ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని యర్రమళ్లకు చెందిన లెనిన్ చౌదరి (27) భీమడోలు మండలంలో ఉన్న ఓ కూల్‌డ్రింక్ కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి విధులు ముగిసిన అనంతరం బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. నాచుగుంట వద్దకు వచ్చేసరికి రోడ్డు పక్కనే ఆపి ఉన్న లారీని గమనించలేదు. దీంతో లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. చేబ్రోలు ఎస్సై స్వామి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కన్నీరుమున్నీరైన తల్లి

కుమారుడు లెనిన్ చౌదరి మృతితో తల్లి వరద కన్నీరుమున్నీరుగా విలపించడం గ్రామస్తులను కలచివేసింది. గతంలోనే పెద్ద కొడుకు, భర్తను కోల్పోగా ఇప్పుడు చిన్నకుమారుడు కూడా దూరం కావడంతో ఆమె హృదయవిదారకంగా రోదించింది.

భీమవరం హాస్పిటల్స్‌లో ఆధునిక పరికరాలు



వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

భీమవరం (ప్రకాశంచౌక్) : భీమవరం హాస్పిటల్స్‌లోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో అత్యాధునిక పరీక్ష పరికరాలను ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ , హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. అత్యాధునిక ఎకోసైన్స్ ఫైబ్రోస్కాన్ (లివర్ స్కాన్) స్మార్ట్ సి ప్లస్ టెక్నాలజీ, ఒలింపస్ 190 సిస్టంలను ప్రారంభించిన ఆయన వీటి ద్వారా రోగుల సమస్యలను సులభంగా గుర్తించవచ్చని చెప్పారు. భీమవరం హాస్పిటల్స్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వీఎస్ శ్రీనివాస్, చైర్మన్ డాక్టర్ జి.గోపాలరాజు , ఎండీ కేవీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ పరికరాల ద్వారా కచ్చితమైన వ్యాధి నిర్ధారణ చేసి వైద్య సేవలు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: ఒక వ్యక్తి అదృశ్యంపై గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. పంగిడిగూడెంకు చెందిన కొనాల యేసురత్నం ఈ ఏడాది మే 27న తన భార్య స్వాతికి ఫోన్ చేసి, తనకు కమతం పని కుదిరిందని, నెల వరకు ఇంటికి రానని చెప్పి వెళ్లాడు. తరువాత అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోంది. దీంతో స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కోరుతూ ర్యాలీ



ఏలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత క్రైస్తవులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): దేశంలో దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు డిమాండ్ చేశారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఇన్ ఇండియా కాథలిక్ భారత పీఠాధిపతుల సమాఖ్య పిలుపు మేరకు ఏలూరు నగర ఐక్య క్రైస్తవుల, అభ్యుదయవాదుల కార్యాచరణ బృందం ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం బిషప్ జయరావు నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించి, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు రిజర్వేషన్లు దక్కకుండా కేంద్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి తిరస్కరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాన్ని మతం నుంచి వేరు చేయాలని, మతం మారినా కుల వివక్ష కొనసాగుతోందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఐక్యరాజ్య సమితి సారథ్యంలో దళిత క్రైస్తవులకు రిజర్వేషన్‌ల కల్పనపై రాజ్యాంగంలో సవరణలు చేయాలని కోరారు. తొలుత ఏలూరు బిషప్ హౌస్ నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు ర్యాలీలో పాల్గొన్నారు. ఐసీఎం అగ్రపీఠాధిపతి బిషప్ జాన్ ఎస్‌డీ రాజు మాట్లాడుతూ 73 ఏళ్ల మత ఆధార వివక్ష రద్దు చేసి దళిత క్రైస్తవులకు దళిత హోదా కల్పించాలని కోరారు. 1950వ సంవత్సరంలో భారత రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లోని పేరా 3 భారత రాజ్యాంగపు ఔన్నత్యానికి మాయని మచ్చ అని జస్టిస్ రంగనాథ్ మిశ్రా చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫాదర్లు, మత కన్యలు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

నాగార్జున యాదవ్ నియామకంపై హర్షం



ఏలూరులో హర్షం వ్యక్తం చేస్తున్న యాదవ సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ అన్నారు. రాష్ట్ర విద్య, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) చైర్మన్‌గా యనమల నాగార్జున యాదవ్‌ను నియమించడంపై ఏలూరు జిల్లా యాదవ సంఘం, ఏలూరు నగర యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఏటిగట్టు ప్రాంతంలోని యాదవ సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధిగా, వైఎస్సార్ విద్యావిభాగంలో అందించిన సేవలకు గుర్తింపుగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన నాగార్జున యాదవ్‌ను ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి యాదవ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కాబినేట్‌లో కారుమూరి వెంకట నాగేశ్వరరావుకి మంత్రి పదవి ఇవ్వడంతో పాటు పలు పదవుల్లో అగ్రతాంబూలం ఇస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని)లకు యాదవ సంఘాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు చిదరబోయిన శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కిలారపు బుజ్జి, కోశాధికారి గొర్ల రామారావు, నగర అధ్యక్షులు బొట్టా అజయ్, జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఉపాధ్యక్షులు దాసరి గోవింద, నాయకులు మల్లిపూడి రాజు, బోయిన నాగభూషణం, నాగనబోయిన ఉయ్యూరు, ఆకుల గంగాధర్, బోయిన కేదారి, వీర్ల రాంబాబు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యాభివృద్ధికి లయన్స్ సేవలు అభినందనీయం



విద్యార్థులకు స్టేషనరీ అందజేస్తున్న లయన్స్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): విద్యాభివృద్ధికి లయన్స్‌క్లబ్ విశేషంగా కృషి చేస్తుందని లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రమణయ్య పేర్కొన్నారు. డైమండ్స్ ఆధ్వర్యంలో వేగేశ్న రామరాజు సహకారంతో స్థానిక 26వ వార్డు మునిసిపల్ స్కూల్‌లోని విద్యార్థులకు స్నాక్స్, స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రా ఆంజనేయస్వామి, కె.సాయి సత్యనారాయణ రాజు, లియో క్లబ్ సభ్యులు దీప్తి, స్కూల్ ఉపాధ్యాయురాలు పద్మజ, అంగన్‌వాడీ సభ్యులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు వార్డులకు ఆరు నామినేషన్‌లు

పెంటపాడు: మండలంలో రెండు వార్డు సభ్యుల ఉపఎన్నికకు సంబంధించి ఆరు నామినేషన్‌లు దాఖలు అయినట్లు పెంటపాడు ఎంపీడీవో సీహెచ్. బాలాజీ తెలిపారు. పంచాయతీ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ వేసేందుకు గురువారంతో గడువు ముగిసింది. కె. పెంటపాడులో 5 వార్డుకు సంబంధించి 5 నామినేషన్‌లు, చింతపల్లి లో 8వ వార్డుకు సంబంధించి 1 నామినేషన్ దాఖలైనట్లు ఆయా గ్రామాల ఎన్నికల అధికారులు కె. పార్థసారధి(ఏవో), ఉన్నమట్ల నవీన్(పీఆర్‌ఏఈ)లు పేర్కొన్నారు. చింతపల్లి గ్రామంలో ఎస్సీ మహిళకు సంబంధించి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కె. పెంటపాడులో పోటీ జరిగే అవకాశం ఉంది.

సర్పంచ్ పదవికి 3 నామినేషన్లు

ఇరగవరం: మండలంలోని కావలిపురం సర్పంచ్ పదవికి మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ తెలిపారు. వనచర్ల అప్పన్నస్వామి, వనచర్ల సత్యవేణి, వాసంశెట్టి సత్యనారాయణలు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

తపాలా ఉద్యోగుల ధర్నా

తాడేపల్లిగూడెం (టీఓసీ): అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు తమ కోర్కెల సాధనలో భాగంగా గురువారం ప్రధాన తపాలా కార్యాలయం వద్ద డివిజనల్ కార్యదర్శి ఎం.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉద్యోగులకు 8 గంటల పని కల్పించాలని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, ఐదు లక్షల గ్రూప్ ఇన్స్యూరెన్స్ కలుగజేయాలని, కుటుంబ సభ్యులకు మెడికల్ సౌకర్యం, టార్గెట్లు మేళాల రూపంలో ఉద్యోగులు వేధింపులు ఆపాలని కోరారు. తమ కోర్కెల సాధనకు దశల వారి పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 12వ తేదీన సర్కిల్ కార్యాలయాలు ముందు ఒకరోజు నిరహార దీక్ష, డిసెంబర్ 5వతేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ పీ అనిల్ కుమార్

తణుకు టౌన్: తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయనగరం ఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ అనిల్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. విద్యాశాఖ నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు పెంటపాడు డీఆర్‌జీ డిగ్రీ కళాశాలకు బదిలీపై వెళ్లగా విజయనగరం ఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ తణుకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక సిబ్బంది, ఇతర సిబ్బంది ఆయన ఘనంగా స్వాగతం పలికారు.

వెంకట్రామన్నగూడెంలో కోడిపందేల శిబిరంపై దాడి

తాడేపల్లిగూడెం రూరల్: కోడిపందేల శిబిరంపై రూరల్ పోలీసులు దాడి చేసి, ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై వీరభద్రరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో ఒక కానిస్టేబుల్ ఉన్నాడు. వారి వద్ద నుంచి రూ.35వేలు నగదు, 44 కోడిపుంజులు, 21 ద్విచక్రవాహనాలు, తొమ్మిది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రూరల్ ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

భీమవరం అర్బన్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రూరల్ ఎస్సై బి.మోహన్‌రావు అన్నారు. భీమవరం మండలంలోని గొల్లవానితిప్పలో గురువారం హెల్మెట్ వాడకం వల్ల కలిగే ఉపయోగాలపై ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీవార్మింగ్ ట్యాబ్లెట్లతో రక్తహీనత దూరం

తాడేపల్లిగూడెం రూరల్: నులి పురుగుల నివారణ మాత్రలతో రక్తహీనతను నివారించవచ్చని మాధవరం పీహెచ్‌సీ వైద్యుడు ఎవీ.వెంకటేశులు అన్నారు. గురువారం మండలంలోని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మోదుగ గుంట గ్రామంలో నులి పురుగుల నివారణమాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలోని 5,087మందికి తొలి రోజు నులి పురుగుల నివారణ బిళ్లలు మింగించారు. కాగా, వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్ ఎస్.హర్ష ఆధ్వర్యంలో డీ–వార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో జీవీవీ.వెంకటేశ్వరరావు, హెచ్‌ఈ ఎస్.మణి, సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు శీలంశెట్టి బాలాజీ, ప్రిన్సిపల్ అనూరాధ, ఏఎన్‌ఎం గంగాదేవి, అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం: మండలం మోదుగ గుంట ఉన్నత పాఠశాలలో బాలికలకు డీ–వార్మింగ్ టాబ్లెట్ వేస్తున్న డాక్టర్ ఎస్.శ్రీహర్ష



తణుకులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు



అత్తిలి: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



తాడేపల్లిగూడెం(టీఓసీ): విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం

తణుకు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తణుకులోని ఎస్ఎన్‌వీటీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు అవగాహనకల్పించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి నులిపురుగుల నివారణ ఆవశ్యకతను వివరించారు. ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.కె.స్వరూప, జి.సునీత, లైబ్రేరియన్ ఎం.వెంకటేశ్వరరావు, కె.ప్రేమకుమారి, జి.సత్యవాణి, ఎన్.భద్రరావు, డి.రమేష్ పాల్గొన్నారు.

తేతలిలో నులిపురుగుల నివారణ దినోత్సవం

తణుకు టౌన్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తణుకు రూరల్ మండలం వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తేతలి గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులకు డీ–వార్మింగ్ మాత్రలు పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ టీఎల్ఎస్ హరిణి, డాక్టర్ కేఎంఆర్ కిషోర్‌లు తెలిపారు. గురువారం తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలోని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు, అంగన్‌వాడీల్లోని పిల్లలకు 2 సంవత్సరాల నుంచి 16 ఏళ్ల వయస్సులోపు వారికి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తణుకు మండలంలో 7,960 మంది పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

అత్తిలి: చిన్నారుల్లో రక్తహీనతను అధిగమించడానికి ఆల్బెండజోల్ డీ–వార్మింగ్ మాత్రలు వేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని అత్తిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె నాగరాజు అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం అత్తిలి ఎస్వీఎస్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈసందర్భంగా ఎంపీపీ మక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ యుక్తవయస్సు నుంచి రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా నులిపురుగు నివారణ మాత్రలు అల్బెండజోల్‌ను వాడాలన్నారు. నులిపురుగుల వల్ల శరీరంలో రక్తహీనత ఏర్పడుతుందన్నారు. పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులిపురుగుల నివారణలో భాగంగా ఒకటి నుంచి 19 ఏళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలకు ఈమాత్రలు పంపిణీ జరుగుతుందోన్నారు. సర్పంచ్ గంటావిజేత నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు రక్తహీనత రాకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇస్తున్నారని తెలిపారు. ఆరోగ్యకేంద్ర పరిధిలో 6,103 మందికి గాను 5,984 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్ గంటావిజేత నాగరాజు, సీహెచ్‌ఓ ఎం మురళి, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్ సుధ, ఆరోగ్యకార్యకర్త సీహెచ్ భాను, ప్రధానోపాధ్యాయులు ఎల్ లక్ష్మీనారాయణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలిద్దాం

తాడేపల్లిగూడెం (టీఓసీ): నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా గురువారం స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగుల పిల్లలకు ఏఎన్ఎం డి సుష్మ వారి బృందంచే ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుష్మ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. పిల్లల కడుపులో ఉన్న నులి పురుగులు చనిపోయి వారు ఆరోగ్యంగా ఉంటారని వెల్లడించారు. భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.జ్యోతి, ఉపాధ్యాయిని కె.కుమారి, ఆశ వర్కర్ పూర్ణ, సత్యవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నులి పురుగులతో ఆరోగ్య సమస్యలు

పెంటపాడు: నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ముదునూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో 7,178 పిల్లలకు గాను, 7023 మందికి ఆయా సబ్ సెంటర్ల ద్వారా మాత్రలు మింగించినట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ రమణ తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 97.6 శాతం నమోదైనట్లు ఆయన తెలిపారు. పెంటపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మొత్తం 5,262 మంది పిల్లలకు గాను 4,730 మందికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు వైద్యాధికారి తోట రాజేష్ తెలిపారు. ఎంపీపీ దాసరి హైమావతి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, డాక్టర్ టి.రాజేష్ కుమార్, ఎంఈవో ఎం. శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది, పాల్గొన్నారు. పెంటపాడు ప్రభుత్వ బేసిక్‌స్కూలువద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నల్లమిల్లి విజయానందరెడ్డి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళలు పాల్గొని చిన్నారులకు నులిపురుగుల దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో హెచ్ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- పుల్లాయగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం



తాడేపల్లిగూడెం మండలం పుల్లాయగూడెం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో లబ్ధిదారునితో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. గురువారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం పుల్లాయగూడెం, వెంకట్రావుపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు తన పాలనలో రైతును ఏనాడైనా ఆదుకున్నాడా ?అని ప్రశ్నించారు. వ్యవసాయం దండగని చులకన చేశాడన్నారు. నేడు జగన్ పాలనలో వ్యవసాయాన్ని ఒక గాడిలో పెట్టారన్నారు. ఈ–క్రాప్ ద్వారా ఏ రైతు ఎంత పండించాడు అనే విషయాలను సేకరించడం జరిగిందన్నారు. తద్వారా వేరే ప్రాంతాల వారు ఇక్కడ ధాన్యం విక్రయించకుండా కట్టడి చేశారన్నారు. రైతుకు మద్దతు ధర కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో రూ.1435లు మద్దతు ధర కల్పించామన్నారు. చత్తీస్‌గఢ్‌లో రూ.1100లకు లభిస్తుందన్నారు. రూ.300లు అధనంగా రైతుకు అందిస్తున్నామన్నారు. అలాగే పిల్లలందరినీ చదివించే బాధ్యత తీసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. విద్యతో యువతను సక్రమమైన మార్గంలో నడిపిస్తుంటే చంద్రబాబు మాత్రం వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడని విమర్శించారు. జగన్ పాలన పట్ల రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని మడం తిప్పని నేతగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. వైఎస్సార్ సీపీ నాలుగేన్నర పాలనలో ప్రతి కుటుంబం లబ్ధి పొందారని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేశారని, నాడు–నేడుతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇదిలా ఉంటే పుల్లాయగూడెం గ్రామంలో 2004వ సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా జరిగిన అభివృద్ధే తప్ప గోతులు పడిన రోడ్లపై తట్ట మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. తిరిగి 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కృష్ణాపురం – పుల్లాయగూడెం, పుల్లాయగూడెం– కొండ్రుప్రోలు రహదారులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ, కట్టా రంగబాబు, సర్పంచ్‌లు ఎలిపే గాంధీ, చీకట్ల పుష్పలక్ష్మీకుమారి, ఎమ్పీటీసీలు మార్లపూడి సుబ్బారావు, నార్ని శంకరరావు, ఉప సర్పంచ్ ఉసురుమర్తి శ్రీను, సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, జడ్డు హరిబాబు, చిక్కాల సత్యనారాయణ, గుమ్మళ్ల తాతారావు, తహసీల్దార్ వై.దుర్గాకిషోర్, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఏడీఏ పి.మురళీకృష్ణ, పీఆర్ డీఈ వీఎన్.వేణుగోపాల్, ఎంఈవో–2 పీఎంకే.జ్యోతి, హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, ఎలక్ట్రికల్ ఏఈ అల్లు రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఆర్.శ్రీనివాస్, ఈవో ఆర్‌వీ.బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, అంకం శ్రీరామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధ, నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, చీకట్ల మల్లేశ్వరరావు, తమ్మిశెట్టి చుక్కయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పంచభూతాలను పరిరక్షించుకోవాలి



తణుకు పట్టణంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ సుధాకర్



తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏపీడీ వీరాస్వామి

తాడేపల్లిగూడెం రూరల్: గాలి, నీరు, ఆకాశం, భూమి కలుషితం కాకుండా పరిరక్షించుకోవాలని డ్వామా ఏపీడీ బి.వీరాస్వామి అన్నారు. మన భూమి – మన దేశం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కడియద్ద గ్రామంలో పంచ్ ప్రాణ్ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ వీరాస్వామి మాట్లాడుతూ పంచభూతాలను కలుషితం చేయడం వల్ల మానవాళి జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు కాలుష్య నివారణలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, కార్యదర్శి కె.శ్రీనివాసు, నీలాద్రిపురం పంచాయతీ కార్యదర్శి టి.పవన్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

తణుకు అర్బన్: దేశానికి స్వాతంత్య్రం తేవడానికి కోసం మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని మునిసిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురువారం తణుకు మునిసిపాలిటీ పరిధిలోని సచివాలయ సెక్రటరీలు మట్టి, దీపాలతో పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు పూరైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వాతంత్రోద్యమ కీర్తిని చాటే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అందులో భాగంగా ముఖ్యంగా స్వాతంత్య్ర పోరాటాల్లో తణుకుకు చెందిన 17 మంది అమర వీరుల పేర్లను చరిత్రలో ఉంచే క్రమంలో ఎన్టీఆర్ పార్కు ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై పొందుపరిచామన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సెక్రటరీలు దీపాలు వెలిగించి పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటరమణ, శానిటరీ ఇనస్పెక్టర్ గోవిందయ్య, సెక్రటరీలు, మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

తేతలి 8వ వార్డుకు ఆరు నామినేషన్లు

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం తేతలి గ్రామ పంచాయతీ 8వ వార్డుకు జరిగే ఉప ఎన్నికలకు సంబంధించి గురువారం ఐదు నామినేషన్‌లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి యశ్వంత్ తెలిపారు. బీసీ జనరల్ అభ్యర్థులకు చెందిన ఈ వార్డు సభ్యుని పదవికి సంబంధించి గురువారం వైఎస్సార్‌సీపీ బలపర్చిన కోట వెంకటేష్ రెండు సెట్లు, అతని డమ్మీగా వీరవల్లి సత్యనారాయణ రెండు సెట్ల నామినేషన్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు. అదే విధంగా టీడీపీ బలపర్చిన కోట దుర్గారావు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, నాయకులు భూపతిరాజు రామకృష్ణంరాజు, కోట స్వామీజీ, దారం శ్రీను, ఊబా రాజు, తదితరులు పాల్గొన్నారు. అయితే ఈవార్డు సభ్యునిగా గెలిచి అకాల మృతి చెందిన కోట వెంకటేష్ (పప్పు) భార్య కోట విజయ పార్వతి బుధవారమే తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. దీంతో మొత్తం నామినేషన్‌లు ఆరుకు చేరుకున్నాయని తెలిపారు.



తేతలి 8వ వార్డు సభ్యునిగా నామినేషన్‌లు దాఖలు చేస్తున్న దృశ్యం

ముద్దాపురంలో ఒకటే నామినేషన్...

తణుకు మండలం ముద్దాపురం గ్రామ పంచాయతీ పదో వార్డుకు ఒక నామినేషన్ దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈవార్డు జనరల్ కేటగిరీకి కేటాయించడంతో గ్రామానికి చెందిన గవిడి శ్రీను తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసినట్లు తెలిపారు. ముద్దాపురం పంచాయతీ 10వ వార్డుకు సంబంధించి ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఇక్కడ ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

ప్రీమియం చెల్లింపుల్లో జీఎస్టీని రద్దుచేయాలి

తణుకు అర్బన్: ఎల్ఐసీ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపుల్లో జీఎస్టీని రద్దు చేయాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జోనల్ సెక్రటరీ పీఎల్ నరసింహరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెంట్లు డిమాండ్స్ డే సందర్భంగా తణుకు ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో గురువారం ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీలో ప్రవేశపెట్టిన ఇ ఇన్సూరెన్స్ పాలసీ విధానాన్ని రద్దు చేయాలని, ఏజెంట్లకు చెల్లించే కమిషన్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, డైరెక్ట్ మార్కెటింగ్ విధానాన్ని ఆపాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ లిమిట్ పెంచాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏవోఐ ఏజెంట్ల యూనియన్ అధ్యక్షుడు సలాది ఉదయ భాస్కరరావు, కార్యదర్శి మడిచర్ల రవి రామకృష్ణ, కోశాధికారి నార్కెడమిల్లి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాస్, ఏజెంట్లు సుందరం ఆచారి, నార్ని వీర వెంకటరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తణుకులో నిరసన తెలుపుతున్న ఎల్ఐసీ ఏజెంట్లు, నాయకులు

సేవకు చిరునామాలు సచివాలయాలు

ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన



దర్శిపర్రులోని గ్రామ సచివాలయం

పెంటపాడు: గ్రామ స్వరాజ్యం అనేమాట పుస్తకాల్లో చదవడం, ప్రసంగాల్లో వినటం తప్ప వాస్తవిక పరిస్థితుల్లో ఎప్పుడూ చూడలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు, సచివాలయాలతో ఇంటి ముంగిటకే పాలన వచ్చింది. తద్వారా అసలైన గ్రామ స్వరాజ్యం కళ్లముందే చూస్తున్నామని ప్రజలు చెబుతున్నారు. సచివాలయాలంటే సేవలకు చిరునామాలుగా మారాయి. మండలంలో 53 వేల మంది జనాభాకు ఇళ్ల వద్ద నుంచి ప్రభుత్వానికి సంబంధించి అన్ని సేవలు అందే వెసులుబాటు కలిగింది. ఆయా గ్రామాల్లోని వార్డుల్లో పనిచేస్తున్న కార్యదర్శులు, వలంటీర్లు, గ్రామాల ప్రజలకు నిత్యం పథకాల పేరిట సేవలు అందిస్తూనే ఉన్నారు. కాగా వారు అందిస్తున్న సేవలు వర్ణనాతీతం. ప్రతీనెలా 1తేదీన ఠంచన్‌గా తెల్లవారుతుండగానే వారికి సంబంధించిన ఇళ్లలో వలంటీర్లు పింఛన్లు తలుపుతట్టి మరీ ఇస్తున్నారు. దీంతో లబ్ధిదారుల కళ్లలో ఆనందం వెల్లివిరిస్తోంది. ప్రతీనెలా చౌకడిపోకు మెల్లి రేషన్ సరుకుల కోసం వరుసలో నిలబడి సరుకులు తీసుకొనే అసౌకర్యానికి చరమగీతం పాడి ఇంటివద్దకే రేషన్ బండి వచ్చేలా వలంటీర్లు పర్యవేక్షిస్తున్నారు. సచివాలయాల ద్వారా నవరత్నాల పథకాలకు సంబంధించి అందరికీ ఇళ్లు, జగనన్న చోదోడు, చేయూత, పెన్షన్ కానుక, విద్యాదీవెన, వసతిదీవెన, జగన మరణ ధ్రువీకరణ పత్రాలు, రిసర్వే ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు వందకు పైగా సేవలు సచివాలయల ద్వారా ప్రజలకు అందుతున్నాయి. గుమ్మం దాటకుండానే వార్డు సచివాలయాలు, వలంటీర్లు వ్యవస్థ వచ్చిన తరువాత ప్రభుత్వ పాలన ఇంటివద్దకే వచ్చింది. ఇప్పుడు లబ్ధిదారులు ఇంటి గుమ్మం దాటకుండానే సచివాలయాల ద్వారా సేవలు అందుతున్నాయి.

ప్రభుత్వ పథకాలు అభినందనీయం



ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హుల ఇళ్లకు వలంటీర్లు వచ్చి ఆధార్‌కార్డు జెరాక్సుకాపీ ఇస్తే వారే ఆయా అర్హతను బట్టి దేనికి అర్హులో దరఖాస్తు చేయిస్తున్నారు. వారి ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడంతో ఇబ్బందులు తప్పాయి. వార్డు సచివాలయాల ద్వారా వలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయం.

– కట్టుబోయిన కృష్ణప్రసాద్, జట్లపాలెం

వ్యవస్థ బాగుంది



సచివాలయాల వ్యవస్థ వచ్చాక అన్ని ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే వస్తున్నాయి. మా ఇంటికి ప్రతీనెలా ఒకటిన వలంటీర్లు పింఛన్ సొమ్ము అందిస్తోంది. సచివాలయాలు, వలంటీర్లు లేక ఇంతకు ముందు ఏ అవ సరం వచ్చినా కార్యాలయాల చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. ముఖ్యమంత్రి జగనన్న ఆ శ్రమను తప్పించారు.

– భట్టు భరతాంజనేయులు, రావిపాడు